Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag



# తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం

## దొరల పాలన ముగిసిందనీ.. ప్రజా పాలన ప్రారంభమయింది

- ఇటు ప్రమాణ స్వీకారం..అటు గడీలు బద్దలు
- ప్రగతి భవన్ ముందు గల ఎత్తయిన గ్రిల్స్‌ను, బారీకేడ్స్‌ను తొలగింపు
- తన ప్రమాణాన్ని నిలబెట్టుకున్న రేవంత్ .. దివ్యాంగురాలు రజనీకి ఉద్యోగం



**యదార్థవాది, హైదరాబాద్, 7 డిసెంబర్ :** తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. అశేష అభిమానుల మధ్య, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతల నడుమ పండుగలాంటి వాతావరణంలో సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆయనతోపాటు మరో 11 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. దొరల పాలన ముగిసిందనీ.. ప్రజా పాలన ప్రారంభమయిందనీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే వ్యాఖ్యానించిన రేవంత్.. ఆ దిశగానే అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తోంది. గురువారం రేవంత్ ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా కనిపించిన రెండు దృశ్యాలు.. రేవంత్ పాలన విభిన్నంగా ఉండబోతోందని నిరూపిస్తోంది. ప్రమాణ స్వీకారం చేయడానికంటే ముందే ప్రగతి భవన్ ముందు ఏర్పాటు చేసిన ఎత్తయిన గ్రిల్స్‌ను, బారీకేడ్స్‌ను తొలగించేలా రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రగతి భవన్ ముందు రోడ్డు పక్కగా ఏర్పాటు చేసిన షెడ్‌ను కూడా తీసేయాలని సూచనలు చేశారు.

కాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన ప్రమాణాన్ని నిలబెట్టుకున్నారు. ఎన్నికల ముందు గాంధీభవన్ సాక్షిగా ఓ దివ్యాంగురాలు రజనీకి ఇచ్చిన హామీని అమలు చేశారు. ఎల్బీ స్టేడియంలో సీఎంగా బాధ్యతలు చేపట్టగానే లక్షలాది ప్రజల సాక్షిగా రజనీకి ఉద్యోగం ఇస్తూ రేవంత్‌రెడ్డి తన హామీని నెరవేర్చారు. స్టేజీపైనే రజనీకి ఉద్యోగ పత్రాలను అందజేశారు. ముందుగా ఆరు గ్యారెంటీలపై రేవంత్‌రెడ్డి తొలి సంతకం చేయగా... అనంతరం రజనీకి ప్రభుత్వోద్యోగం ఇస్తూ రెండో సంతకం చేశారు.

### రజనీ బ్యాక్‌గ్రౌండ్ ఇదే..

నాంపల్లి నియోజకవర్గం బోయిగూడ కమాన్ ప్రాంతానికి చెందిన రజనీ అక్టోబరు 17న గాంధీభవన్‌లో రేవంత్‌రెడ్డిని కలిశారు. దివ్యాంగురాలిని కావడంతో తనకు ఉద్యోగం లభించడం లేదని, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని, ఉద్యోగం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. రజనీ, ఆమె కుటుంబసభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్న రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీల కార్డును సంతకం

మిగతా 2లో

- పోరాటాలతో త్యాగాల పునాది మీద ఏర్పడిన తెలంగాణ
- అమరవీరుల ఆకాంక్షను నెరవేరుస్తాం
- ప్రగతిభవన్ చుట్టూ ఉన్న కంచెలు బద్దలు కొట్టాము
- తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేస్తాం
- శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రజాభవన్‌లో ప్రజా దర్బార్
- మేము పాలకులం కాదు.. ప్రజా సేవకులం
- కార్యకర్తలను గుండెల్లో పెట్టి చూసుకుంటా”
- ముఖ్యమంత్రిగా తన తొలి ప్రసంగంలో రేవంత్ రెడ్డి

**యదార్థవాది, హైదరాబాద్, 7 డిసెంబర్ :** రేవంత్‌రెడ్డి సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. ఎల్బీ స్టేడియంలో కిక్కిరిసన జనసందోహం, అగ్రనేతల సమక్షంలో రేవంత్‌తో ప్రమాణం చేయించారు గవర్నర్ తమిళిసై. రేవంత్ ప్రమాణం స్వీకారం తర్వాత మరో 11 మంది మంత్రులు వరుసగా ప్రమాణస్వీకారం చేశారు. వారితో గవర్నర్ తమిళిసై రాజ్యాంగ బద్ధంగా ప్రమాణం చేయించారు. సీఎంతోపాటు డిప్యూటీ సీఎంగా భట్టి, మంత్రులుగా కొండా సురేఖ, సీతక్క, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్, జూపల్లి, పొంగులేటి, తుమ్మల, రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ ప్రమాణం చేశారు.రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారానికి ంఎఅఅ అగ్రనేతలు సోనియా, రాహుల్, ఖర్గే, ప్రియాంకతోపాటు కీలక నేత కేసీ వేణుగోపాల్, హిమాచల్ గవర్నర్ సుఖ్విందర్‌సింగ్ హాజరయ్యారు. రేవంత్ అను నేను అంటూ సీఎంగా రేవంత్ రెడడి ప్రమాణం చేస్తుండగా సభా ప్రాంగణం జయజయ ధ్వానాలతో మార్మోగింది. అభిమానులు ఈలలు, కేకలతో హోరెత్తించారు. ప్రమాణ స్వీకారం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఒకరినొకరు కౌగిలించుకుని ప్రజలకు అభివాదం చేశారు.ప్రమాణస్వీకారోత్సవ వేదికపై రేవంత్‌రెడ్డి కుటుంబసభ్యులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రేవంత్ భార్యతోపాటు కూతురు, అల్లుడు, మనువడు హాజరయ్యారు. రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారోత్సవంతో ఎల్బీ స్టేడియం పరిసరాలు కాంగ్రెస్



నేతలు, కార్యకర్తలు, అభిమానులతో కిక్కిరిసిపోయాయి. కళాకారుల డప్పుదరువులు, ఆటపాటలు, మహిళలు బోనాలతో రావడంతో స్టేడియం సందడిగా మారింది. ఎల్బీ స్టేడియం ముందు లంబాడీ వేషధారణలో మహిళలు నృత్యాలతో ఆకట్టుకున్నారు. వేపమండలతో చిన్నారుల డ్యాన్సు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

### సోనియా, రాహుల్ లకు నమస్కారములు

మంత్రులందరూ ప్రమాణ స్వీకారం తర్వాత సోనియా, రాహుల్ గాంధీలతో పాటు ముఖ్య నేతలందరికీ నమస్కరించారు. అయితే అందరూ

మిగతా 3లో

## రేపటి నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం



**యదార్థవాది , హైదరాబాద్, 7 డిసెంబర్ :** ఈనెల 9 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమని ఆర్థిక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. గురువారం నాడు సచివాలయంలో మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఈ భేటీ గురించిన వివరాలను మీడియాకు శ్రీధర్‌బాబు

మిగతా 5లో

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం జగన్



**యదార్థవాది, విజయవాడ, 7 డిసెంబర్ :** సీఎం జగన్ 216 కోట్లతో కనక దుర్గగుడి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయానికి విచ్చేసిన సీఎం జగన్కు మేళ తాళాలతో, మంగళ వాయిద్యాలతో కోలాటాల నడుమ మంత్రి కొట్టు సత్యనారాయణ, హోంమంత్రి తానేటి

మిగతా 6లో

● ఇప్పటికే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో అధికారుల అధ్యయనం



యదార్థవాది, హైదరాబాద్, 7 డిసెంబర్ : మహిళలకు టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తూ రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నది. శనివారం నుంచి ఈ సదుపాయం అందుబాటులోకి రానున్నది. బస్సుల్లో ఆధార్ కార్డును చూపించి మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. శుక్రవారం సంబంధిత శాఖ అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించే సమావేశానంతరం తుది మార్గదర్శకాలు ఖరారు కానున్నాయి. ఈ పథకం అమలుపై మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న తమిళనాడు, కర్ణాటకలో టీఎస్ఆర్టీసీ ఐదుగురు అధికారుల బృందం పర్యటించింది. ఆ రాష్ట్రాల్లో ఉచిత ప్రయాణం ఏయే క్యాటగిరీ బస్సుల్లో అమలు చేస్తే ఎంత భారం పడనున్నదనే దానిపై అధ్యయనం చేసింది. కర్ణాటకలో ఈ పథకం కోసం ఎంత ఖర్చు అవుతున్నది? దాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎలా సర్దుబాటు చేస్తున్నది? వంటి విషయాలను పరిశీలించి నివేదికను సిద్ధం చేసినట్టు సమాచారం. ఆ నివేదికను సీఎంకు శుక్రవారం అందజేసే అవకాశం ఉన్నదని అధికారులు తెలిపారు.

### ఏటా 3-4 వేల కోట్ల భారం

తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మహిళలకు ఉచిత ప్రయాణం హామీ ఇచ్చింది. దీన్నిబట్టి కర్ణాటక మాడల్‌నే ఇక్కడా అమలు చేయాల్సి ఉన్నది. కర్ణాటక తరహాలో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ పథకాన్ని అమలు చేస్తే ఏడాదికి రూ.2,200 కోట్లు, పల్లెవెలుగు బస్సులకే పరిమితం చేస్తే ఏటా రూ.750 కోట్లు అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని అన్ని బస్సుల్లో అమలు చేస్తామని చెప్పడంతో ఈ ఖర్చు రూ.3 వేల కోట్ల నుంచి రూ.4 వేల కోట్ల వరకు ఖర్చయ్యే అవకాశం ఉన్నదని అధికారులు భావిస్తున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణ పథకం అమలు చేయటం వల్ల ఆ రూపంలో ఆర్టీసీ కోల్పోయే టికెట్ ఆదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం రీయింబర్స్ చేయాల్సి ఉంటుంది. ఎక్స్‌ప్రెస్ బస్సుల వరకు ఈ పథకాన్ని అమలు చేస్తే ప్రతి నెల ప్రభుత్వం ఆర్టీసీకి రూ.450 కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది.

### తమిళనాడులో పింక్ బస్సులు

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని దక్షిణాదిలో తొలుత తమిళనాడు ప్రారంభించింది. అయితే కేవలం నగర, పట్టణ ప్రాంతాల్లో తిరిగే సిటీ ఆర్డినరీ బస్సుల్లోనే ఈ వెసులుబాటు కల్పించింది. ఇందుకోసం ప్రత్యేకంగా గులాబీ రంగులో ఉండే బస్సులను అందుబాటులోకి తెచ్చింది. ఈ రంగు బస్సుల్లోనే మహిళలకు ఉచిత ప్రయాణం అందుబాటులో ఉంటుంది.

### జీరో టికెట్ అమలు

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అకడ కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత ప్రయాణం హామీ ఇచ్చి, అధికారంలోకి రాగానే అమల్లోకి తీసుకొచ్చింది. అక్కడ రాష్ట్రవ్యాప్తంగా ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించారు. ప్రస్తుతం అక్కడ మహిళలకు జీరో టికెట్ విధానాన్ని అమలు చేస్తున్నారు. అంటే.. రూ.సున్నా ఉండే జీరో టికెట్‌ను జారీ చేస్తున్నారు. దీని ద్వారా ఎంతమంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారన్నది లెకిస్తారు. అలా రోజుకు ఎన్ని టికెట్లు జారీ అయ్యాయో నమోదు చేసి నెలవారీగా లెకిస్తారు. ఇకడ అదే పద్ధతిని అమలుచేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం. ఇందుకోసం ప్రస్తుతం టికెట్ మిషన్లలో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించాల్సి ఉంటుందని, దాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసేందుకు కనీసం రెండు వారాల సమయం పట్టే అవకాశం ఉన్నదని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

## తుఫాను నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే మరో 18 రైళ్లను రద్దు

యదార్థవాది, విజయవాడ, 7 డిసెంబర్ : మిగ్‌జాం తుఫాను నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే మరో 18 రైళ్లను రద్దు చేసింది. తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు నడిచే రైళ్లను రద్దు చేస్తున్నట్లు తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో ఇప్పటికేపెద్ద ఎత్తున రైళ్లను రద్దు చేసిన విషయం తెలిసిందే.

ఈ మేరకు ప్రయాణికులు సహకరిం చాలని కోరింది. ఈ నెల 8న నడవాల్సిన న్యూ తిన్‌సుకియా -బెంగళూరు (22502), న్యూ జాల్పాయ్‌గురి -చెన్నై సెంట్రల్ (22612), న్యూ తిన్‌సుకియా-కేఎస్ఆర్ బెంగళూరు సిటీ (22502) రైళ్లను రద్దు చేసినట్లు పేర్కొంది. 09న నడవాల్సిన అగర్తలా- ఎస్ఎంవీటీ (12504) రైళ్లతో నడవాల్సిన చెన్నైసెంట్రల్ -తిరుపతి (16203), తిరుపతి - చెన్నై సెంట్రల్ (16204), చెన్నై సెంట్రల్-శ్రీమాత వైష్ణోదేవి కత్రా (16031) రద్దు చేసింది.చెన్నై సెంట్రల్-విజయవాడ (20677), విజయవాడ -చెన్నై సెంట్రల్ (20678), చెన్నైసెంట్రల్ - విజయవాడ (20678), చెన్నై సెంట్రల్-తిరుపతి (16057), తిరుపతి - చెన్నై సెంట్రల్ (16058), తిరుపతి-చెన్నై సెంట్రల్ (16057),తిరుపతి - చెన్నై సెంట్రల్ (16058), చెన్నై సెంట్రల్ - తిరుపతి (16053), తిరుపతి - చెన్నై సెంట్రల్ (16054), చెన్నై సెంట్రల్ -విజయవాడ (12077), విజయవాడ - చెన్నైసెంట్రల్ (12078), చెన్నై సెంట్రల్-హైదరాబాద్ (12603), చెంగల్‌పట్టు -కాచిగూడ (17651) రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వేశాఖ వివరించింది.

ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ముగ్గురు తమ అభిమాన నేతలు క్యాబినెట్ మంత్రుల హోదాలో గురువారం ప్రమాణ స్వీకారం చేయడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఆనందాలకు హద్దులు లేకుండా పోయాయి. దశాబ్దం కల నెరవేరిన వేళ అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి తో సహా ఉమ్మడి జిల్లాకు చెందిన మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. దీంతో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఈ ప్రమాణ మహోత్సవములకు లక్షలాదిగా కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. భట్టి ఉప ముఖ్యమంత్రిగా, నీటిపారుదల శాఖ మంత్రిగా, తుమ్మల రోడ్లు భవనాల శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో ఉమ్మడి జిల్లాలోని నాయకులు కార్యకర్తల్లో ఆనందోత్సవాలు వెల్లివిరిసాయి. ఈ నేపథ్యంలో లక్ష్మీదేవిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బాణసంచాకాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సంబరాలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



పూణెం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ సెక్రెటరీ గౌస్ భాయ్, ఆధ్వర్యంలో జరిగాయి.

ఇందులో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు అయుబ్ ఖాన్, సర్పంచులు బండా వెంకటేశ్వర్లు, చింతా రమేష్, ఉప సర్పంచ్ తాటి బాలకృష్ణ, నరసింహారావు, కొంపల్లి వీరయ్య, ఉప్పల.హేమంత్, జీడి మహేష్, దేవేందర్, కేవీ రెడ్డి, రావు కిరణ్, సూరిబాబు, కృష్ణ, షబ్బీర్ , ఉబ్బని రాజు, ముత్యం, కడియాల సత్యనారాయణ, లక్ష్మణ్, భాస్కర్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్.. వేదిక ప్రజా భవన్

యదార్థవాది, హైదరాబాద్, 7 డిసెంబర్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. సీఎంగా రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎంగా మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారం చేస్తూ రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ప్రగతి భవన్ ఇనుప కంచెలు బద్దలు కొట్టామని.. శుక్రవారం ఉదయం 10 గంటలకు అక్కడ ప్రజా దర్బార్ నిర్వహిస్తామని చెప్పారు. ప్రగతి భవన్ పేరుని జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌గా మారుస్తున్నట్లు ప్రకటించారు. ఇకపై ప్రజా భవన్‌కు ఎవరైనా రావొచ్చు అని.. ఎలాంటి ఆంక్షలు ఉండవని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ లభించిందని, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటుతో సమాన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు రేవంత్ రెడ్డి. తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాదని, ప్రపంచంతోనే పోటీపడేలా



చేస్తానన్నారు. కాగా ప్రజా దర్బార్ ప్రతి శుక్రవారం నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ప్రజా దర్బార్ ద్వారా ప్రజల ఫిర్యాదులను స్వీకరించి వెంటనే పరిష్కరించేలా సీఎం రేవంత్ చర్యలు చేపట్టనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి.

# అసెంబ్లీలో అగ్రకులాలదే పెత్తనం..

### 52శాతం ఎమ్మెల్యేలు వారే..!

యదార్థవాది, హైదరాబాద్, 7 డిసెంబర్ : 119మంది ఎమ్మెల్యేలు ఉన్న తెలంగాణ అసెంబ్లీలోకి ఈ సారి 43మంది రెడ్డి కులానికి చెందిన వారే అడుగుపెట్టనున్నారు. 13 మంది వెలమలు, నలుగురు కమ్మలు, బ్రాహ్మణ, వైశ్య కులాల నుంచి ఒక్కొక్కరు అసెంబ్లీలో అడుగుపెడతారు. అటు బీసీల ఎమ్మెల్యేల సంఖ్య 19గా ఉంది.తెలంగాణ, ఏపీ రాజకీయాలను కులాలను వేరు చేసి చూడలేం. కులసమీకరణలు, లెక్కలు లేకుండా ఎన్నికలు జరగవు. ఎస్సీ, ఎస్టీలకు ఫిక్సడ్ సీట్లు ఉంటాయి.. మిగిలిన కులాల వారికి ఉండవు. ఎవరైనా ఓపెన్‌గా కంటెస్ట్ చేయవచ్చు. గెలవచ్చు.. అసెంబ్లీలోకి అడుగుపెట్టవచ్చు. ఇక ఎన్నికల్లో ఆ కులానికి ఇది చేస్తాం.. ఈ కులం కోసం ఇది చేస్తాం అని చెబుతు ఓట్లు అడుగుతారు అభ్యర్థులు. మహిళా కోటా కావాలని రోడ్లు ఎక్కుతారు కానీ అసలు టికెట్ కూడా ఇవ్వరు.. ఇక బీసీల కోసం కులగణన చేపడతామని చెబుతారు కానీ టికెట్లు ఇవ్వడంలో వారికి కూడా మొండిచెయ్యే. తెలంగాణ ఎన్నికలు ఫలితాల తర్వాత ఆసక్తికర లెక్కలు బయటకొచ్చాయి. తెలంగాణలో మొత్తం 119నియోజకవర్గాలున్నాయి. అందులో 31 రిజర్వ్‌డ్ సీట్లు. అంటే ఎస్సీ, ఎస్టీ సీట్లు. ఈ సీట్లలో మిగిలినవారు పోటిచేసే ఛాన్స్ లేదు.

మొత్తం 19సీట్లలో ఎస్సీలు, 12సీట్లలో ఎస్టీలు నిలబడతారు. ఇక మిగిలిన 88సీట్లు ఓపెన్ క్యాటగిరి. అంటే ఎవరైనా నిలపడొచ్చు. ఈ 88సీట్లలో ఈసారి 43 మంది రెడ్డిలు, 13 మంది వెలమలు, నలుగురు కమ్మలు, బ్రాహ్మణ, వైశ్యకులాల నుంచి ఒక్కొక్కరు అసెంబ్లీలో అడుగుపెడతారు. అంటే 119 మంది ఎన్నికైన ప్రతినిధులలో 52శాతం అగ్రకులాల వారే ఉన్నారు.ఇటీవలి కాలంలో ఎక్కువగా కులగణన గురించి దేశవ్యాప్తంగా తీవ్ర చర్చజరిగింది. ముఖ్యంగా బీసీల శాతం తేల్చేందుకు కులగణన చేపడతామని పలు పార్టీలు ప్రకటించాయి. బీసీల సంఖ్య ఎక్కువగా ఉన్న చోట్ల రిజర్వేషన్ శాతాన్ని పెంచుతామని చెప్పాయి.

ఇక తెలంగాణలో గెలిస్తే 'బీసీ'నే సీఎంగా చేస్తామని బీజేపీ ప్రకటించింది కూడా. అయితే నిజానికి బీసీ ఎమ్మెల్యేల సంఖ్య చాలా తక్కువగా ఉంది. ఈ సారి తెలంగాణ అసెంబ్లీలో అడుగుపెట్టేవారిలో 19 మంది బీసీ ఎమ్మెల్యేలు ఉన్నారు. అంటే 16శాతం మంది బీసీలన్నమాట. అటు బీసీ జనాభా 50శాతానికి పైగా ఉందని అంచనా. ఇక 1983 నుంచి తాజా అసెంబ్లీ ఎన్నికల వరకు రెడ్డిలు, వెలమలు, కమ్మలు వారి జనాభా తక్కువగా ఉన్నా అసెంబ్లీలో మెజారిటీ సీట్లలో వారే ఉంటున్నారు. 40 ఏళ్లుగా అధికారంలో ఉన్న పార్టీతో సంబంధం లేకుండా రెడ్డి ఎమ్మెల్యేలు సగటున 30 నుంచి 43, వెలమలు 8 నుంచి 13 మధ్య, కమ్మలు 3-8 మధ్య, బ్రాహ్మణులు 1 నుంచి 7 మధ్య ఉన్నారు.

# ఏజెన్సీ భద్రాద్రి జిల్లాకు మంత్రి పదవి లేనట్లేనా..!!

యదార్థవాది, కొత్తగూడెం బ్యూరో - 7, డిసెంబర్ : రాష్ట్రంలోనే ఎంతో ప్రాముఖ్యత కలిగిన భద్రాద్రి జిల్లాకు రాష్ట్ర క్యాబినెట్లో మంత్రి పదవి దక్కక పోవడంతో జిల్లా ప్రజల్లో చాలా అసంతృప్తి కనిపిస్తుంది. జిల్లాగా ఆవిర్భవించక ముందు ఎప్పుడో రెండు దశాబ్దాల క్రితం కొత్తగూడెం కు చెందిన టిడిపి ఎమ్మెల్యే కోనేరు నాగేశ్వరరావుకు చిన్న నీటిపారుదల శాఖ మంత్రి గా పదవిదక్కింది. అది కూడా కొన్నాళ్ల ముచ్చటగానే మారింది. అనంతరం 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయంతో అప్పట్లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్లో కేవలం కొంతకాలానికి కొత్తగూడెం కు చెందిన వనమా వెంకటేశ్వరరావు ఆరోగ్యశాఖ మంత్రిగా చేశారు. పూర్తిస్థాయిలో వనమా మంత్రిగా ఎక్కువ కాలం కొన్ని కారణాలతో చేయలేకపోయారు. అప్పటినుంచి సుమారు 15 ఏళ్ల కాలంగా ఈ ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఏ ఎమ్మెల్యే కూడా మంత్రి కాలేదు. కాగా రాష్ట్రంలోని పూర్తిస్థాయి ఏజెన్సీ జిల్లా గా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం ఆనుకొని మూడు రాష్ట్రాల సరిహద్దులున్నాయి. జిల్లాలో గిరిజన ప్రజానీకం అధిక శాతం ఉంది. ప్రతిసారి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులే మంత్రులుగా అవకాశాలు పొందుతున్నారు. 2014 తర్వాత భద్రాద్రి జిల్లాగా ఏర్పడిన అనంతరం. గుమ్మడి ఖమ్మం కొత్తగూడెం జిల్లాలో ఒకే ఒక్క బీఆర్ఎస్ సీటు కొత్తగూడెం నుంచి జలగం వెంకట్రావు గెలిచినప్పటికి మంత్రి పదవి దక్కలేదు. అప్పుడు కూడా ఖమ్మం నుంచి బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా నియమితులై తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా కొనసాగారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఉమ్మడి ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల నుంచి ఒకే ఒక్క సీటు టిఆర్ఎస్ గెలుచుకుంది. అంతకుముందు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన పువ్వాడ అజయ్ కుమార్ టిఆర్ఎస్ లోకి వెళ్లి 2018లో ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ ఎన్నికల్లో మంత్రి తుమ్మల పాలేరు నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అప్పుటి ఎన్నికల్లో కొత్తగూడెం సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న వెంకట్రావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు చేతిలో ఓడిపోయారు. 2018లో మిగతా 9 సీట్లు కాంగ్రెస్ మిత్రపక్షాలకు రాగా భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య తప్ప 8 మంది కాంగ్రెస్, మిత్రపక్షల ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఒకరకంగా బిఆర్ఎస్ పార్టీ అప్పట్లో ప్రలోభాలకు గురిచేసి పార్టీలో పార్టీ చేర్చుకున్న ఎమ్మెల్యేలతో ఉమ్మడి జిల్లాలో తొమ్మిది మందితో మెజారిటీగా కనిపించింది. కానీ భద్రాద్రి జిల్లానుంచి నలుగురు ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ లో చేరినప్పటికీ ఒక్కరికి కూడా మంత్రి పదవి ఇవ్వలేదు. రాష్ట్రంలోనే ఎంతో ప్రాధాన్యత కలిగి ఉండి ఇండస్ట్రియల్ జిల్లాగా, రాష్ట్రంలోనే అధిక జనాభా కలిగిన ఏకైక ఏజెన్సీ జిల్లాగా భద్రాద్రి కొత్తగూడెం బి ఆర్ఎస్ పార్టీ పదేళ్ల కాలంలో ఒక మంత్రి పదవి కూడా ఇవ్వలేదు. ఇంతకుముందు ఐదేళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ కూడా ఇక్కడి ఏజెన్సీ ఎమ్మెల్యేలకు మంత్రి పదవి ఇవ్వకపోవడం గమనార్హం. గత ఎన్నికల తర్వాత కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావుకు మాత్రం ప్రభుత్వ విప్ అంటూ ఏదో ఒక పదవి అంటించారు. ఈ పదవి వల్ల జిల్లా ప్రజలకు ఒరిగిందేమీ లేదు. మళ్లీ నవంబర్ నెలలో జరిగిన ఎన్నికల్లో గతంలో కాంగ్రెస్ వదిలి బీఆర్ఎస్ లో చేరిన సిట్టింగ్ ఎమ్మెల్యేలందరినీ జిల్లా ప్రజలు ఘోరంగా ఓడించారు. కొత్తగూడెం నుంచి కాంగ్రెస్, మిత్రపక్షాల మద్దతుతో సిపిఐ అభ్యర్థిగా తెలంగాణ ఉద్యమ నాయకుడు కూనంనేని సాంబశివరావు 26 వేల పైచిలుకు మెజార్టీ ఓట్లతో బిఆర్ ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పై గెలుపొందడం విశేషం. అలాగే కాంగ్రెస్ కు ద్రోహం చేసి బిఆర్ఎస్ లోకి వెళ్లిన వనమాతోపాటు ఇల్లందులో హరిప్రియ, రేగా కాంతారావు లతోపాటు మిత్రపక్షల అభ్యర్థిగా గెలిచి బి ఆర్ఎస్ లోకి వెళ్లిన అశ్వరావుపేట సిట్టింగ్ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు ఆయా నియోజకవర్గాల ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకునేలా ఘోరంగా ఓట్ల తేడాతో ఓడించారు. ఇప్పుడు జిల్లా నుంచి గెలిచిన సిపిఐ ఎమ్మెల్యే కునంనేని కి లేదా కాంగ్రెస్ నుంచి గెలిచిన ముగ్గురు ఎమ్మెల్యేలలో ఒకరికి మంత్రి పదవి ఇస్తే బాగుండేదనే అభిప్రాయం జిల్లా ప్రజల్లో కార్యకర్తల్లో వినిపిస్తుంది. ఏకంగా ఖమ్మం జిల్లాకు మూడు క్యాబినెట్ మంత్రి హోదాలు లభించటంపై ఒకవైపు సంతోషంగా ఉన్నప్పటికీ తమ భద్రాద్రి జిల్లాకు కూడా ఒక మంత్రి ఉంటే బాగుండేదనే అభిప్రాయం సర్వత్ర వ్యక్తమవుతుంది.



యదార్థవాది, భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ - 7, డిసెంబర్ : ఊహించని విధంగా భద్రాద్రి జిల్లా రైతాంగాన్ని భారీ నష్టానికి గురిచేసిన మిచౌంగ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ మేరకు గురువారం పార్టీ అనుబంధ ఏఐకేఎం ఎస్ బృందంతో జిల్లా కలెక్టర్ ప్రియాంక ను వినతి పత్రం అందించారు. తుఫాన్ నష్టపరిహారాన్ని సాధ్యమెనంత త్వరగా న్యాయబద్ధంగా రైతాంగానికి అందించాలని డిమాండ్ చేశారు. గత నాలుగు రోజులుగా మిచౌంగ్ తుఫాను వలన ఎడతెరిపి లేకుండా ప్రతి భారీ వర్షాలు కురవడం వల్ల చేతికొచ్చిన వరి, పత్తి మిర్చి, మొక్కజొన్న తోటలకు భారీ నష్టం జరిగిందన్నారు. మిర్చి తోటలు మొత్తంగా నేలకు వరిగి పోవడం వల్ల ఒక్కో ఎకరానికి రూ.లక్ష పైబడి పెట్టుబడి నష్టం జరిగిందన్నారు. అదేవిధంగా కోతకు వచ్చిన వరి ధాన్యం తడిసి ముక్కి పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. ముందు జాగ్రత్తగా కోసి ఆరేసిన ధాన్యంపై బరకాలు కప్పినప్పటికీ భారీ వర్షం వరద నీటి వల్ల తడిసిపోయాయన్నారు. జిల్లాలో రైతాంగం కోట్లాది రూపాయల పెట్టుబడి పెట్టి పంట చేతకొచ్చే క్రమంలో తుఫాన్ వల్ల నష్టపోవడం చాలా దురదృష్టకరమన్నారు.

జిల్లా కలెక్టర్ వెంటనే నివేదికలు రూపొందించి ప్రభుత్వానికి అందించాలని కోరారు. సాధ్యమైనంత త్వరగా అధికార యంత్రాంగాన్ని గ్రామాలలో పంట నష్టం సర్వేలకు పంపించాలని డిమాండ్ చేశారు. మిర్చి పంటకు ఎకరాకు లక్ష రూపాయలు, వరి ధాన్యానికి రూ.50 వేలు, పత్తి పంటకు 30 వేలు, మొక్కజొన్న కు రూ. 20 వేల చొప్పున నష్టపరిహారాన్ని ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాగా ఎన్నికల పేరుతో ఆపిన రైతు బంధు డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. ఖాతాలో డబ్బులు వేయకుంటే రైతాంగ ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, AIKMS జిల్లా ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్, జిల్లా అధ్యక్షులు బట్టు ప్రసాద్, జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు, ఎట్టి నరసింహారావు, కల్తి వెంకటేశ్వర్లు, సర్పంచ్ సొరాటక్క, నాయకులు మోత్కూరి మల్లికార్జునరావు, కొండపానేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం

(మొదటి పేజీ తరువాయి భాగం)

సీతక్కకు ప్రత్యేక గౌరవం ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు .. సోనియా లేచి నిలబడి.. ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని మాట్లాడారు. రాహుల్ గాంధీతో పాటు ప్రియాంక కూడా సీతక్కను ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ లో చేరిన తర్వాత సీతక్క పార్టీ కష్టపడ్డారు. భారత్ జోడో యాత్రలో కూడా కీలక పాత్ర పోషించారు. మహిళా కాంగ్రెస్ కీలక బాధ్యతల్లో ఉన్నారు. పైగా ఆమె నక్సల్ ఉద్యమం నుంచి ప్రజా రాజకీయాల్లోకి వచ్చారు. అందుకే.. సీతక్కపై అందరూ ప్రత్యేకమైన గౌరవం చూపించారు. ఆమె ప్రస్థానం స్ఫూర్తిదాయకంగా ఉండటం వల్ల ప్రతి సందర్భంలోనూ సీతక్క ప్రత్యేకంగా నిలుస్తున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏఐసీసీ అగ్రనేతలందరూ తరలి వచ్చారు. ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు కాంగ్రెస్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు.. ఇతర నేతలు కూడా తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఎల్బీ స్టేడియం కిక్కిరిసిపోయింది. ముఖ్యమైన నేతలందరూ తరలి రావడంతో హైదరాబాద్ మొత్తం సందడిగా మారింది. ముందుగా పార్టీ అగ్రనేత సోనియాగాంధీతో కలిసి ప్రత్యేక వాహనంలో రేవంత్ వేదిక వద్దకు చేరుకున్నారు. కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన ముఖ్యనేతలు ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకతో పాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ సీఎంలు, సీనియర్ నేతలు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు తరలివచ్చారు. తెలంగాణ నూతన స్పీకర్‌గా వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో ఆయన మంత్రిగా పనిచేశారు. తాజాగా ఆయన్ను స్పీకర్‌గా ఎంపిక చేస్తూ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది.

### తెలంగాణ సమగ్రాభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

ప్రగతిభవన్ చుట్టూ ఉన్న కంచెలు బద్దలు కొట్టామని.. ఇకపై అందరూ ప్రగతిభవన్‌కు రావచ్చు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తొలి ప్రసంగంలో తెలిపారు. గురువారం ఎల్బీస్టేడియంలో ప్రమాణస్వీకార మహోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. తెలంగాణ నూతన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. రేవంత్‌తో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం అనంతరం ముఖ్యమంత్రిగా రేవంత్ తొలిసారి ప్రసంగించారు."పోరాటాలతో ఏర్పడ్డ రాష్ట్రం తెలంగాణ. త్యాగాల పునాది మీద తెలంగాణ ఏర్పడింది. తెలంగాణ సమగ్రాభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం. ప్రజా ప్రభుత్వం ఏర్పాటులో కృషి చేసిన అందరికీ ధన్యవాదాలు. అమరవీరుల ఆకాంక్షను నెరవేరుస్తాం. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేస్తాం. ప్రగతిభవన్ చుట్టూ ఉన్న ఇనుప కంచెను బద్దలు కొట్టాం. ప్రగతిభవన్‌కు ఇక అందరూ వెళ్లొచ్చు. తెలంగాణ ప్రజలు నా మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెడతా. రేపు (శుక్రవారం) ఉదయం 10 గంటలకు ప్రజాభవన్‌లో ప్రజా దర్బార్ నిర్వహిస్తాం. మేము పాలకులం కాదు.. ప్రజా సేవకులం. ప్రతీ కార్యకర్త కష్టాన్ని గుర్తు పెట్టుకుంటా. కార్యకర్తలను గుండెల్లో పెట్టి చూసుకుంటా" అంటూ హామీ ఇస్తూ.. జై కాంగ్రెస్, జై జై సోనియమ్మ అంటూ ముఖ్యమంత్రి రేవంత్ తన ప్రసంగాన్ని ముగించారు. కాగా.. ఎల్బీస్టేడియంలో జరిగిన ఈ ప్రమాణస్వీకార మహోత్సవానికి ఏఐసీసీ అగ్రనేతలు హాజరయ్యారు.

# చిరు..బాలయ్య ఏంటి సార్ ఈ జోరు?





చిరంజీవి లేకుండానే షూటింగ్ నిర్వహిస్తున్నారు. ఇందులో తొలుత ముగ్గురు హీరోయిన్లు ఎంపిక చేస్తున్న ట్లు ప్రచారం సాగింది. మెగాస్టార్...నటసింహం ఏమాత్రం తగ్గడం లేదు. తర్వాత తరం జూనియర్ హీరోలైనా ఆలోచిస్తున్నారు గానీ...ఈ సూపర్ సీనియర్ లు మాత్రం తగ్గేది దేనికి? అంటున్నారు. స్టోరీ డిమాండ్ చేస్తే ఎంత మంది హీరోయిన్లతోనైనా నటిస్తాం..అందులో మాకెందుకు మొహమాటం అనేస్తున్నారు. అవును సన్నివేశం సరిగ్గా ఇలాగే ఉందిప్పుడు. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి 156వ సినిమా వశిష్ట దర్శకత్వంలో సెట్స్ కి వెళ్లిన సంగతి తెలిసిందే.

చిరంజీవి లేకుండానే షూటింగ్ నిర్వహిస్తున్నారు. ఇందులో తొలుత ముగ్గురు హీరోయిన్లు ఎంపిక చేస్తున్న ట్లు ప్రచారం సాగింది. దీనిలో భాగంగా వాళ్లంతా సీనియర్ భామలే అవుతారని అంతా అనుకున్నారు. ఈ నేపథ్యంలో త్రిష..నయనతార..తమన్నా... కాజల్ అగర్వాల్..అనుష్క శెట్టి లాంటి భామల పేర్లు తెరపైకి వచ్చాయి. తాజాగా ఇప్పుడా నెంబర్ పెరుగుతుంది. ముగ్గురు కాదు ఐదుగురు హీరోయిన్లను ఎంపిక చేసినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని వినిపిస్తుంది.

సీనియర్..జూనియర్ భామల్ని అందర్నీ కలిపి ఎంపిక చేసుకున్నా షాక్ అవ్వాల్సిన పనిలేదనిపిస్తుంది. స్టోరీ డిమాండ్ మేరకు ఈ రకంగా మేకర్స్ ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది. ఆ కారణంగా హీరోయిన్లగా ఇంకా ఎవర్నీ ఫైనల్ చేయలేదన్నది తాజా అప్ డేట్. ఇక నటసింహ బాలయ్య కథానాయకుడిగా బాబి దర్శక త్వంలో ఓమాస్ యాక్షన్ చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇందులో బాలయ్యకి ఏకంగా ముగ్గురు భామల్ని ఎంపిక చేస్తున్నారుట. ఇప్పటికే ఊర్వశి రౌతేలా ఎంట్రీ కన్ఫమ్ అయింది. ఆమె షూటింగ్ లో పాల్గొంటుంది. మరో నాయికగా మీనాక్షి చౌదరిని తీసుకుంటున్నట్లు ప్రచారం సాగు తోంది. ఇప్పుడా భామతో పాటు మరో యువ నాయికని ఎంపిక చేయాలని బాబి భావిస్తున్నాడుట. స్టోరీ డిమాండ్ చేయడంతో ఇంత మందికి ఛాన్స్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా 60 దాటినా హీరోలిద్దరు మాత్రం తగ్గడం లేదు సుమీ.

# యానిమల్ 'జోయా' గురించి చర్చోపచర్చలు



హిందీ నటి త్రిప్తి దిమ్రీ ఆ పాత్రలో నటించి బాలీవుడ్ తో పాటు టాలీవుడ్ ప్రేక్షకులను కూడా మెప్పించింది. రణబీర్ కపూర్ హీరో గా రష్మిక మందన్న హీరోయిన్ గా నటించిన యానిమల్ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి పాజిటివ్ స్పందన వచ్చింది. సినిమాలోని పాత్రలను దర్శకుడు సందీప్ వంగ చూపించిన తీరుకు విమర్శకులు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు.

యానిమల్ సినిమాలో జోయా పాత్రలో కనిపించిన నటి గురించి

ప్రస్తుతం ఆసక్తికర చర్చ జరుగుతోంది. హిందీ నటి త్రిప్తి దిమ్రీ ఆ పాత్రలో నటించి బాలీవుడ్ తో పాటు టాలీవుడ్ ప్రేక్షకులను కూడా మెప్పించింది. ప్రస్తుతం ఆమె గురించి సోషల్ మీడియాలో చర్చోప చర్చలు

జరుగుతున్నాయి. ఇప్పటికే రవితేజ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమా కోసం ఆమెను సంప్రదించారు, ఆమె ఓకే చెప్పిందనే వార్తలు జోరుగా వస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు అలాంటి చర్చలు జరగలేదని యూనిట్ సభ్యుల నుంచి క్లారిటీ వచ్చింది. ఇక ఆమె సినిమాల గురించి కూడా అప్పుడే చర్చలు మొదలయ్యాయి. నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతున్న క్వాలా తో ప్రేక్షకులకు పరిచయం అయ్యి జోయా పాత్ర ద్వారా మరింత పాపులారిటీని సొంతం చేసుకుంది. ప్రస్తుతం హిందీలో పలు సినిమాల్లో నటిస్తున్న ఈ అమ్మడు సౌత్ లో మాత్రం ఇంకా ఏ సినిమాకు కమిట్ అవ్వలేదు.

చిన్నా చితక పాత్రల్లో, గెస్ట్ రోల్స్, ఐటం సాంగ్స్ లో నటించేందుకు సిద్ధంగా లేనంటూ త్రిప్తి చెప్పుకొచ్చింది. సౌత్ లో నటించేందుకు అభ్యంతరం లేదు. కానీ స్టార్ హీరోల సినిమాల్లో మాత్రమే నటిస్తానంటూ చెప్పుకొచ్చింది. ఈమె ప్రతిభకి కాస్త వెయిట్ చేస్తే తప్పకుండా సౌత్ లో స్టార్స్ నుంచి పిలుపు వచ్చే అవకాశాలు లేకపోలేదని ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు.

# స్టైలిష్ లుక్ లో సమంత స్టన్నింగ్ గ్లామర్!



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ఈమధ్య సినిమాలకు బ్రేక్ ఇచ్చి ఇతర కార్యక్రమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ఈమధ్య సినిమాలకు బ్రేక్ ఇచ్చి ఇతర కార్యక్రమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఖుషి మూవీ తర్వాత సినిమాల నుంచి విరామం తీసుకున్న సమంత కొన్ని రోజులపాటు వెకేషన్ వెళ్లొచ్చింది. అప్పటినుంచి సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటూ తన ప్రతి మూమెంట్ ని అభిమానులతో షేర్ చేసుకుంటూ వస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా సమంత సోషల్ మీడియాలో షేర్ చేసిన కొన్ని పిక్స్ నెటిజన్స్ ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.

'ఏకమ్' పేరుతో సమంత ప్రీ స్కూల్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. తన ఫ్రెండ్ శిల్పారెడ్డి తో కలిసి సమంత ఈ ప్రీస్కూల్ ని మొదలుపెట్టింది. తాజాగా ఈ ప్రీస్కూల్ ని సందర్శించింది. అందుకు సంబంధించిన కొన్ని ఫోటోలను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంది. ఈ ఫోటోల్లో చిన్నారులతో సరదాగా చిల్ అవుతూ కనిపించింది. అంతేకాకుండా ఇందులో మరోసారి తన సిగ్నేచర్ ఫ్యాషన్ లుక్ ని మైంటైన్ చేసింది. ఈ ఫోటోల్లో సమంత స్టైలిష్ బ్లూ కలర్ బ్లేజర్, చిక్ డెనిమ్, ట్రెండీ గాగుల్స్ ధరించి తన క్యూట్ స్టైల్ తో ఆకట్టుకుంది. ప్రస్తుతం సమంత షేర్ చేసిన ఈ పిక్స్ నెట్టింట ఫ్యాన్స్ తో పాటూ నెటిజన్స్ ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఈ పిక్స్ చూసిన ఫ్యాన్స్ సమంత స్టైలిష్ లుక్ అదుర్స్, సమంత క్యూట్ స్టైల్ అదిరిపోయింది, బ్లేజర్ లో సమంత మరింత బ్యూటిఫుల్ గా ఉందంటూ.. కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

కాగా 2020 లో సమంత తన ఫ్రెండ్స్, ఫ్యాషన్ డిజైనర్ శిల్పారెడ్డి, ఎడ్యుకేషనిస్ట్ ముక్తా ఖురానాతో కలిసి 'ఏక్కం' ప్రీ-స్కూళ్లను జూబ్లీహిల్స్‌లో ప్రారంభించింది. విద్యా విధానంలో సరికొత్త ఆవిష్కరణ, నైపుణ్యాన్ని తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ ప్రీ-స్కూల్ ఏర్పాటు చేసినట్లు సమంత తెలిపింది. దీంతోపాటు 'సాకీ' అనే దుస్తుల బ్రాండ్ ని కూడా రన్ చేస్తోంది సమంత. రీసెంట్ గా న్యూట్రివేటివ్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తో కలిసి కొత్త వ్యాపారాన్ని స్టార్ట్ చేసింది. అలా సినిమాలతో పాటు వివిధ రకాల వ్యాపారాల్లోనూ రాణిస్తూ మల్టీ టాలెంటెడ్ ఉమెన్ గా పేరు తెచ్చుకుంది. ఇక చివరగా విజయ్ దేవరకొండ సరసన ఖుషి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది సమంత. శివ నిర్వాణ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. కానీ సినిమాలో విజయ్ - సమంత కెమిస్ట్రీ, సాంగ్స్ కి ఆడియన్స్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ మూవీ తర్వాత సమంత 'సిటాడేల్' అనే వెబ్ సిరీస్ చేసింది. త్వరలోనే ఈ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ లో రిలీజ్ కానుంది.

# శ్రీవల్లి స్పీడ్ గురించి టాలీవుడ్ లో డిస్కషన్!



నేషనల్ క్రిస్ రష్మిక మందన్న ఖాతాలో 'యానిమల్' రూపంలో మరో విజయం పడింది. ఈసారి బాలీవుడ్ లో ఈ అమ్మడు సక్సెస్ దక్కించుకోవడం చాలా ప్రత్యేకమైన విషయంగా చెప్పుకోవాలి. నేషనల్ క్రిస్ రష్మిక మందన్న ఖాతాలో 'యానిమల్' రూపంలో మరో విజయం పడింది. ఈసారి బాలీవుడ్ లో ఈ అమ్మడు సక్సెస్ దక్కించుకోవడం చాలా ప్రత్యేకమైన విషయంగా చెప్పుకోవాలి. హిందీలో ఇప్పటి వరకు రష్మిక మందన్న గుడ్ బై మరియు మిషన్ మజ్ను సినిమాల్లో నటించింది. ఆ రెండు సినిమాలు కూడా ఆమెకు నిరాశనే మిగిల్చాయి. బాలీవుడ్ లో ఎట్టకేలకు యానిమల్ సినిమాతో సాలిడ్ సక్సెస్ ను అందుకుని బోనీ కొట్టిన ఈ అమ్మడు సౌత్ లో కూడా జోరు కంటిన్యూ చేస్తుంది. యానిమల్ ఇచ్చిన జోష్ తో మరింత స్పీడ్ గా సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. ప్రస్తుతం పుష్ప 2 వంటి ప్రతిష్టాత్మక భారీ చిత్రంలో అల్లు అర్జున్ కి జోడీగా శ్రీవల్లి పాత్రలో రష్మిక మందన్న నటిస్తున్న విషయం తెల్సిందే.

పుష్ప 2 సినిమాలో నటిస్తూనే మరో వైపు ఇతర సినిమాలను కూడా రష్మిక చేస్తుంది. సుకుమార్ నుంచి పర్మీషన్ తీసుకుని మరీ తాను కొత్త సినిమాలకు కమిట్ అవుతున్నట్లుగా ఆ మధ్య ఒక చిట్ చాట్ లో రష్మిక పేర్కొంది. అందులో భాగంగా రష్మిక తాజాగా గర్ల్ ఫ్రెండ్ అనే సినిమాను రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో మొదలు పెట్టింది. తాజాగా షూటింగ్ షురూ అయింది. ఇక రెయిన్ బో అనే చిత్రంలో కూడా రష్మిక నటిస్తున్నట్లుగా అధికారిక ప్రకటన వచ్చింది. ఆ సినిమా షూటింగ్ గురించి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూడు సినిమాలే కాకుండా నితిన్ హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమాలో కూడా రష్మిక మందన్న నటిస్తున్నట్లు అధికారిక ప్రకటన వచ్చింది. భీష్మ సినిమా కాంబినేషన్ లో సినిమా అంటూ ఆ మధ్య ఒక వీడియోను కూడా విడుదల చేసి మైత్రి మూవీ మేకర్స్ వారు అధికారికంగా ఆ సినిమా ను ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు ఆ సినిమాకు సంబంధించిన అప్డేట్ లేదు. త్వరలోనే ఆ సినిమా షూటింగ్ లో రష్మిక పాల్గొంటుందేమో చూడాలి. మొత్తానికి నేషనల్ క్రష్ శ్రీవల్లి రష్మిక మందన్న జోరు మామూలుగా లేదనే చెప్పాలి.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL / 2023/ 85376 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.